रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 5=00 Paise
మూల్యము : రూ 5=00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं १ नई दिल्ली सोमवार १२ नवम्बार, २०० ७ /३० असवीयुजा खण्ड १४
No. 1 New Delhi Monday 12 November, 2007/30 Aashviuja Vol. 14
సంఖ్య 1 న్యూఢిల్లీ సోమవారము 12 నవంబర్, 2007/30 ఆశ్వియుజ సంపుటము 14

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 5th June, 2007/20 Adika Jaista, 1929 Sarvajith

The Translations in Telugu of the following Acts namely:-

(1) The Poisons Acts, 1919 (Act No. 12 of 1919); (2) The Maternity Benefit Act, 1961 (Act No. 53 of 1961); (3) The Contempts of Court Act, 1971 (Act No. 70 of 1971); (4) The Cable Television Networks Act, 1995 (Act No. 7 of 1995) and (5) The Technological Development Board Act, 1995 (Act No. 44 of 1995) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) విషముల చట్టము, 1919 (1919 లోని 12వ చట్టము); (2) ప్రసూతి ప్రయోజన చట్టము, 1961 (1961 లోని 53వ చట్టము); (3) న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971 (1971 లోని 70వ చట్టము); (4) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995 (1995 లోని 7వ చట్టము) మరియు (5) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995 (1995 లోని 44వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ప్రసూతి ప్రయోజన చట్టము, 1961

## (1961 లోని 53వ చట్టము)

(12 డిసెంబరు, 1961)

బిడ్డ పుట్టుటకు ముందు, ఆ తరువాత కొంత కాలావధి వరకు కొన్ని వ్యవస్థాపనలలో స్త్రీల ఉద్యోగమును క్రమబద్ధము చేయుటకును, ప్రసూతి ప్రయోజనము మరియు కొన్ని ఇతర ప్రయోజనములను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పన్నెండవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ప్రసూతి ప్రయోజన చట్టము, 1961 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది,—

(ఎ) గనులు మరియు గుర్రముపై సాము, గరిడీ పనులు మరియు ఇతర అభినయముల ప్రదర్శన కొరకు వ్యక్తులు కేంద్ర ప్రభుత్వముచే, నియమించబడిన ఏదేని ఇతర వ్యవస్థాపనకు సంబంధించి; మరియు

(బి) రాజ్యములోని ఇతర వ్యవస్థాపనలకు సంబంధించి రాజ్య ప్రభుత్వముచే;

రాజపత్రములో ఈ విషయమై అధిసూచించునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (1) ఇది ప్రథమత:- చట్టము యొక్క వర్తింపు.

(ఎ) ఒక ఫ్యాక్టరీ, గని లేక ప్లాంటేషన్ అయినట్టి ప్రతి వ్యవస్థాపనకు ప్రభుత్వమునకు చెందిన అట్టి ఏదేని వ్యవస్థాపనతో సహా మరియు గుర్రముపై సాము, గరిడీ పనులు మరియు ఇతర అభినయముల ప్రదర్శన కొరకు అందులో నియమించబడిన వ్యక్తులు గల ప్రతి వ్యవస్థాపనకు;

(బి) పది లేక అంతకు మించి వ్యక్తులు నియమింపబడిన లేక గత పన్నెండు మాసములలో ఏ దినమునైనను నియమింపబడియున్న రాజ్యములోని దుకాణముల మరియు వ్యవస్థాపనలకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము యొక్క భావములోని ప్రతి దుకాణము లేక వ్యవస్థాపనకు

వర్తించును:

అయితే, రాజ్య ప్రభుత్వము, — కేంద్ర ప్రభుత్వ ఆమోదముతో, అట్లు చేయుటకు గల తన ఉద్దేశమును గురించి రాజపత్రములో అధిసూచన ద్వారా రెండు మాసములకు తక్కువ కాని నోటీసును ఇచ్చిన పిమ్మట, ఈ చట్టములోని అన్ని లేక ఏవేని నిబంధనలకు పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయక లేక అన్యథా ఏదేని ఇతర వ్యవస్థాపనల తరగతికి కూడ వర్తించవలెనని ప్రఖ్యానించవచ్చును.

1/G5.

(2) 5-ఏ మరియు 5-బి పరిచ్ఛేదములలో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప,ఈ చట్టములో ఉన్నదేదియు తత్సమయమున ఉద్యోగుల ప్రభుత్వ భీమా చట్టము, 1948 నిబంధనలు వర్తించు ఏదేని ఫ్యాక్టరీ లేక ఇతర వ్యవస్థాపనకు వర్తించదు.

1948లో 34.

నిర్వచనములు.

3. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,—

(ఏ) "సముచిత ప్రభుత్వము" అనగా, గని అయినట్టి ఒక వ్యవస్థాపనకు లేక గుర్రముపై సాము, గరిడీ పనులు ఇతర అభినయముల ప్రదర్శనల కొరకు వ్యక్తులు నియమించబడిన వ్యవస్థాపనకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వమనియు, ఏదేని ఇతర వ్యవస్థాపనకు సంబంధించి రాజ్య ప్రభుత్వమనియు అర్థము;

(బి) "బిడ్డ" అను పదములో నిర్జీవ జనిత బిడ్డ చేరివుండును;

(సి) "ప్రసవము" అనగా బిడ్డ పుట్టుక అని అర్థము;

(డి) "నియామకుడు" అనగా---

(i) ప్రభుత్వ నియంత్రణ క్రింద ఉన్న వ్యవస్థాపనకు సంబంధించి, ఉద్యోగుల పర్యవేక్షణ, నియంత్రణల కొరకు ప్రభుత్వముచే నియమింపబడిన వ్యక్తి లేక ప్రాధికారి అనియు లేక ఏ వ్యక్తిగాని లేక ప్రాధికారిగాని అట్లు నియమించబడని యెడల శాఖాధిపతి అనియు;

(ii) ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ క్రింద గల వ్యవస్థాపనకు సంబంధించి ఉద్యోగుల పర్యవేక్షణ, నియంత్రణల కొరకు అట్టి ప్రాధికార సంస్థచే నియమించబడిన వ్యక్తి అనియు లేక ఏ వ్యక్తిగాని అట్లు నియమింపబడనియెడల స్థానిక ప్రాధికార సంస్థ యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి అనియు;

(iii) ఏదేని ఇతర సందర్భములో వ్యవస్థాపన యొక్క వ్యవహారములపై తుది నియంత్రణ గల వ్యక్తి లేక ప్రాధికారి అనియు మరియు మేనేజరు, మేనేజింగు డైరెక్టరు, మేనేజింగు ఏజెంటు లేక ఏ ఇతర పేరుతో పిలిచినను సదరు వ్యవహారములను ఎవరేని ఇతర వ్యక్తికి అప్పగించినట్టి వ్యక్తి అనియు;

అర్థము.

(ఇ) "వ్యవస్థాపన" అనగా—

(i) ఫ్యాక్టరీ;

(ii) గని;

(iii) ప్లాంటేషను;

(iv) గుర్రముపై సాము, గరిడీ పనులు మరియు ఇతర అభినయముల ప్రదర్శన కొరకు అందు నియమించబడిన వ్యక్తులున్న వ్యవస్థాపన;

(iv- ఏ) దుకాణము లేక వ్యవస్థాపన; లేదా

(v) 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఈ చట్టపు నిబంధనలు వర్తించవలెనని ప్రఖ్యానించిన వ్యవస్థాపన;

అని అర్థము.

(ఎఫ్) "ఫ్యాక్టరీ" అనగా ఫ్యాక్టరీల చట్టము, 1948 లోని 2వ పరిచ్ఛేదపు 1948 లోని 63.
ఖండము (యమ్)లో నిర్వచించిన ఫ్యాక్టరీ అని అర్థము;

(జి) "ఇన్‌స్పెక్టరు" అనగా 14వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన ఇన్‌స్పెక్టరు అని అర్థము;

(హెచ్) "ప్రసూతి ప్రయోజనము" అనగా 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన చెల్లింపు అని అర్థము;

(హెచ్-ఎ) వైద్య చికిత్స ద్వారా గర్భస్రావం అనగా వైద్య చికిత్స ద్వారా 1971 లోని 34.
గర్భస్రావం చట్టము, 1971 నిబంధనల క్రింద అనుమతించిన గర్భస్రావం అని అర్థము;

(ఐ) "గని" అనగా గనుల చట్టము, 1952 లోని 2వ పరిచ్ఛేదపు 1952 లోని 35.
ఖండము (జె)లో నిర్వచించిన గని అని అర్థము;

(జే) "గర్భస్రావము" అనగా గర్భముదాల్చిన ఇరవైఆరు వారములలో గాని, అంతకుముందుగా గాని ఏదేని కాలావధిలో గర్భాశయములోని గర్భిణీకి
సంబంధించిన భాగములను తీసివేయుట అని అర్థము; అయితే భారత శిక్షా స్మృతి 1860 లోని 45.
క్రింద శిక్షార్హమైన ఏదేని గర్భస్రావము ఆ పదపరిధిలో చేరివుండదు;

(కె) "ప్లాంటేషను" అనగా ప్లాంటేషన్ శ్రామిక చట్టము, 1951 లోని 1951 లోని 69.
రెండవ పరిచ్ఛేదపు ఖండము (యఫ్)లో నిర్వచించిన ప్లాంటేషన్ అని అర్థము;

(యల్) "నిర్ణీతపరచిన" అనగా, ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా నిర్ణీతపరచిన అని అర్థము;

(యమ్) సంఘ రాజ్యక్షేత్రము విషయములో "రాజ్య ప్రభుత్వము" అనగా దాని యొక్క పరిపాలకుడు అని అర్థము;

(యన్) "వేతనములు" అనగా అభివ్యక్తమైనదైనను, గర్భితమైనదైనను, ఉద్యోగపు కాంట్రాక్టులోని నిబంధనలను నెరవేర్చినచో ఒక స్త్రీకి నగదుగా చెల్లించిన లేక చెల్లించదగు ప్రతిఫలమంతయు అని అర్థము మరియు ఈ క్రిందివి చేరియుండును—

(1) తత్సమయమున స్త్రీగా, పొందుటకు హక్కు కలిగివున్నట్టి (కరువు బత్తెము, ఇంటి అద్దె బత్తెముతో సహా) నగదు బత్తెములు;

(2) ప్రోత్సాహక బోనసు; మరియు

(3) ఆహార ధాన్యములు మరియు ఇతర వస్తువులను రాయితీపై సరఫరా చేయుటకైన డబ్బు విలువ, కాని ఈ క్రిందివి చేరవు;

(i) ప్రోత్సాహక బోనసుకాని ఏదేని బోనసు;

(ii) అదనపు కాల ఆర్జనలు మరియు జుర్మానాల మూలంగా చేసిన ఏదేని తగ్గింపు లేక చెల్లింపు;

F·NO·2

(iii) నియామకుడు, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద ఏదేని పింఛను నిధికి లేక భవిష్య నిధికి, స్త్రీ యొక్క ప్రయోజనము కొరకు చెల్లించిన లేక చెల్లించవలెను ఏదేని అంశదాయము; మరియు

(iv) ఉద్యోగ సమాప్తిపై చెల్లించవలసిన ఏదేని గ్రాట్యుటీ;

(ఓ) "స్త్రీ" అనగా నేరుగా గాని, ఏదేని ఏజెన్సీ ద్వారా గాని ఏదేని వ్యవస్థాపనలో వేతనముపై నియమించబడిన స్త్రీ అని అర్థము.

ఉద్యోగము గాని, పనిగాని కొన్ని కాలావధులలో స్త్రీ చేయుట నిషేధము.

4. (1) ఏ నియమాకుడు గాని ఒక స్త్రీ ప్రసవించినట్లు లేక గర్భస్రావము లేక వైద్య చికిత్స ద్వారా గర్భస్రావము జరిగినట్లు తెలిసియుండియు, అట్లు ప్రసవించిన లేక గర్భస్రావము జరిగిన దినమునకు అవ్యవహితముగా వచ్చు ఆరు వారములలో ఆమెను ఏదేని వ్యవస్థాపనలో నియమించరాదు.

(2) ఏ స్త్రీయైనను, తన ప్రసవము లేక గర్భస్రావము లేక వైద్య చికిత్స ద్వారా గర్భస్రావము జరిగిన దినమునకు అవ్యవహితముగా వచ్చు ఆరు వారముల వరకు ఏదేని స్థాపనలో పని చేయరాదు.

(3) 6వ పరిచ్ఛేదపు నిబంధనలకు భంగము వాటిల్లకుండా ఏ గర్భవతియైనను ఈ విషయములో తాను అభ్యర్థన చేసుకొన్నప్పటికినీ ఉపపరిచ్ఛేదము (4)లో నిర్దిష్టపరచిన కాలావధిలో నియామకుడు ఆమెకు కష్టము కలిగించు స్వభావము గల లేక ఎక్కువ గంటలపాటు నిలబడి పనిచేయవలసి ఉండు లేక ఏ విధముగనైనను గర్భమునకు లేదా గర్భస్థ పిండము యొక్క మామూలు పెరుగుదలకు ఆటంకము కాగల లేదా గర్భస్రావమునకు కారణము కాగల లేదా ఆమె ఆరోగ్యమునకు ఇతర విధముగా భంగము కలుగగల ఏ పనినైనను చేయవలసినదిగా ఆమెను కోరరాదు.

(4) ఉపపరిచ్ఛేదము (3)లో నిర్దేశించబడిన కాలావధి—

(ఎ) తనకు ప్రసవము రాగలదని అనుకున్న తేదీకి ముందు, ఆరు వారముల కాలావధికి అవ్యవహితపూర్వము వచ్చు ఒక మాసము కాలావధి;

(బి) 6వ పరిచ్ఛేదము క్రింద, గర్భవతియైన స్త్రీ గైరుహాజరీ శెలవు తీసుకొనని సదరు ఆరు వారముల కాలావధిలోని ఏదేని కాలావధి అయియుండవలెను.

ప్రసూతి ప్రయోజనముల చెల్లింపుకు హక్కు కలిగివుండుట.

5. (1) ఈ చట్టపు నిబంధనలకు లోబడి వాస్తవంగా తాను గైరుహాజరీ అయిన కాలావధికి అనగా తాను ప్రసవించిన దినమునకు అవ్యవహితపూర్వవర్తి కాలావధికి తాను వాస్తవముగా ప్రసవించిన దినము మరియు ఆ దినమునకు అవ్యవహితముగా వచ్చు ఏదేని కాలావధికి సగటు దినసరి వేతనపు రేటు చొప్పున, ప్రతి స్త్రీ, ప్రసూతి ప్రయోజన చెల్లింపుకు హక్కు కలిగివుండును మరియు ఆమె యొక్క నియామకుడు అట్టి చెల్లింపుకు బాధ్యుడైయుండును.

<u>విశదీకరణ</u>:– ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము సగటు దినసరి వేతనము అనగా, ప్రసూతి మూలంగా తాను గైరుహాజరీ అయిన తేదీ నుండి అవ్యవహితపూర్వవర్తి మూడు మాసముల కాలావధిలో తాను పనిచేసిన దినములకు తనకు చెల్లించవలసినది, కనీస వేతనముల చట్టము, 1948 క్రింద నిర్ణయించబడిన లేక సవరించబడిన కనీస వేతనపు రేటు లేక పది రూపాయలు, ఏది ఎక్కువైతే అది, స్త్రీ సగటు వేతనము అని అర్థము.

1948లో 11వ చట్టము.

(2) తనకు ప్రసవము రాగలదని అనుకొన్న తేదీకి అవ్యవహితపూర్వవర్తి పన్నెండు మాసములలో ఎనభై దినములకు తక్కువకాని కాలావధికి ఏ వ్యవస్థాపనలోని నియామకుని నుండి ప్రసూతి ప్రయోజనము కోరుచున్నదో ఆ వ్యవస్థాపనలో తాను వాస్తవముగా పనిచేసిననే తప్ప ఏ స్త్రీ అట్టి ప్రసూతి ప్రయోజనమును పొందుటకు హక్కు కలిగివుండదు:

అయితే పైన తెలియచేసిన అర్వాత ఎనభై దినముల కాలావధి, అస్సాము రాజ్యములోనికి వలసవచ్చు సమయమున గర్భవతిగా నుండి వలసవచ్చిన స్త్రీకి వర్తించదు.

<u>విశదీకరణ</u>:- వ్యవస్థాపనలో వాస్తవంగా ఒక స్త్రీ పనిచేసిన దినములను ఉపపరిచ్ఛేదము క్రింద లెక్కకట్టు నిమిత్తము ఆమెకు కాన్పు రాగలదని అనుకొన్న తేదీకి అవ్యవహితపూర్వవర్తి పన్నెండు మాసముల కాలావధిలో ఆమెను లేఆఫ్‌లో నుంచిన దినములను లేక తత్సమయమందు అమలులోనున్న ఏదేని శాసనము క్రింద వేతనముతో కూడిన సెలవు దినములుగా ప్రఖ్యానింపబడిన సెలవు దినములను పరిగణన లోనికి తీసుకొనవలెను.

(3) ఏ స్త్రీయైనను పన్నెండు వారముల గరిష్ఠ కాలావధిగల ప్రసూతి ప్రయోజనమును పొందుటకు హక్కు కలిగివుండును, అందులో ఆరు వారములకు మించని కాలావధి ఆవిడకు ప్రసవము రాగలదనుకొన్న తేదీకి ముందుండవలెను:

అయితే, ఈ కాలావధిలో ఒక స్త్రీ మరణించినపుడు, ఆవిడ మరణించిన దినముతో కలుపుకొని మరియు అప్పటివరకు గల దినములకు మాత్రమే ప్రసూతి ప్రయోజనమును చెల్లించవలెను.

అంతేకాక, ఒక స్త్రీ బిడ్డను ప్రసవించి, తన ప్రసవ సమయములో గాని, ప్రసూతి ప్రయోజనమును పొందు హక్కు కలిగివుండి ప్రసూతి తేదీకి అవ్యవహితముగా వచ్చు కాలావధిలో గాని ఏ సందర్భములోనైనను బిడ్డను విడిచి మరణించినపుడు నియామకుడు మొత్తము కాలావధికగు ప్రసూతి ప్రయోజనమునకు, అయితే సదరు కాలావధిలో బిడ్డ కూడా మరణించినపుడు బిడ్డ మరణించిన తేదీతో సహా అప్పటివరకగు దినములకు, చెల్లింపుకు బాధ్యుడైయుండును.

5-ఎ. ఈ చట్టము క్రింద ప్రసూతి ప్రయోజన చెల్లింపుకు హక్కు కలిగి యున్న ప్రతి స్త్రీ, తాను నియమింపబడిన ఫ్యాక్టరీ లేక ఇతర వ్యవస్థాపనకు, ఉద్యోగుల రాజ్య భీమా చట్టము, 1948 యొక్క వర్తింపుతో నిమిత్తము లేకుండా, ఆ చట్టపు 50వ పరిచ్ఛేదము క్రింద ప్రసూతి ప్రయోజనమును క్లెయిము చేయుటకు ఆవిడ అర్వాత పొందునంతవరకు, ఆ విధముగా హక్కు కలిగివుండుటను కొనసాగించ వలెను.

కొన్ని సందర్భము లలో ప్రసూతి ప్రయోజన చెల్లింపును కొనసాగించుట: 1948 లోని 34.

5-బి. (ఎ) ఉద్యోగుల రాజ్య భీమా చట్టము, 1948 యొక్క నిబంధనలు వర్తించు ఫ్యాక్టరీ లేక ఇతర వ్యవస్థాపనలో నియమించబడిన, ప్రతి స్త్రీకి వర్తించును;

(బి) మాసమునకు ఓవర్‌టైము పనికి ప్రతిఫలమును మినహాయించి ఎవరి వేతనములు ఆ చట్టములోని 2వ పరిచ్ఛేదపు ఖండము (9) లోని ఉప-ఖండము (బి)లో నిర్దిష్టపరచిన మొత్తమునకు మించినవో; మరియు

కొన్ని సందర్భము లలో ప్రసూతి ప్రయోజనము చెల్లింపు. 1948 లోని 34:

(సి) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచిన షరతులను నెరవేర్చునో!

అట్టి ప్రతి స్త్రీ ఈ చట్టము క్రింద ప్రసూతి ప్రయోజనపు చెల్లింపుకు హక్కు కలిగియుండును;

ప్రసూతి ప్రయోజనమున కైన క్లెయిము గురించి నోటీసు మరియు దాని చెల్లింపు.

6. (1) ఒక వ్యవస్థాపనలో నియమించబడి, ఈ చట్టపు నిబంధనల క్రింద ప్రసూతి ప్రయోజనమునకు హక్కు కలిగియున్న ఎవరేని స్త్రీ, తన ప్రసూతి ప్రయోజనమును మరియు ఈ చట్టము క్రింద తాను హక్కు కలిగియుండు ఏదేని ఇతర మొత్తమును తనకుగాని, నోటీసులో తాను నామనిర్దేశము చేయునట్టి వ్యక్తికిగాని చెల్లించవలెననియు తాను ప్రసూతి ప్రయోజనము పొందు కాలావధిలో ఏ వ్యవస్థాపన లోనూ పని చేయననియు తెలుపుచూ నిర్ణీతపరచబడునట్టి ప్రరూపములో తన నియామకునకు, వ్రాతపూర్వకమైన నోటీసు నీయవచ్చును;

(2) గర్భవతియైన స్త్రీ విషయములో ఏ తేదీ నుండి తాను గైరుహాజరు కావచ్చునో ఆ తేదీని తనకు ప్రసవము రాగలదని అనుకొన్న తేదీకి ఆరువారముల కంటె ముందు కానిదైన తేదీ అట్టి నోటీసులో తెలియపరచవలెను;

(3) గర్భవతిగా ఉన్నప్పుడు నోటీసు ఇవ్వని ఎవరేని స్త్రీ, ప్రసవించిన తరువాత సాధ్యమైనంత త్వరలో, అట్టి నోటీసు నీయవచ్చును;

(4) నోటీసు అందిన మీదట, ప్రసూతి ప్రయోజనము పొందు కాలావధిలో ఆమె స్థాపనలో నుండి గైరు హాజరగుటకు నియామకుడు అట్టి స్త్రీని అనుమతించ వలెను;

(5) ఆమెకు ప్రసవము రాగలదనుకున్న తేదీ పూర్వపు కాలావధికైన ప్రసూతి ప్రయోజన మొత్తమును, ఆ స్త్రీ తాను గర్భవతినని నిర్ణీతపరచబడునట్టి రుజువు దాఖలు చేసిన మీదట ఆ స్త్రీకి నియామకుడు ముందుగా చెల్లించవలెను, మరియు తదుపరి కాలావధికి రావలసిన మొత్తమును ఆ స్త్రీ బిడ్డను ప్రసవించినట్లు నిర్ణీతపరచబడునట్టి రుజువు దాఖలు చేసిన నలభై ఎనిమిది గంటలలోపున నియామకుడు ఆమెకు చెల్లించవలెను;

(6) ఈ పరిచ్ఛేదము క్రింద నోటీసు నివ్వకుండుట, ఈ చట్టము క్రింద ప్రసూతి ప్రయోజనమునకు లేక ఏదేని ఇతర మొత్తమునకు, ఆమె అన్యథా హక్కు కలిగియున్నట్టి ప్రయోజనము లేక మొత్తమునకు హక్కులేనట్టిదిగా చేయదు, మరియు అట్టి ఏదేని సందర్భములో ఇన్‌స్పెక్టరు తనంతటతానుగా గాని, ఒక స్త్రీ తనకు పెట్టుకొన్న దరఖాస్తు ద్వారా గాని ఉత్తరువులో నిర్దిష్టపరచబడినట్టి కాలావధిలో అట్టి ప్రయోజనము లేక మొత్తపు చెల్లింపుకు ఉత్తరువు చేయవచ్చును;

స్త్రీ మరణించిన సందర్భములో ప్రసూతి ప్రయోజనపు చెల్లింపు.

7. ఈ చట్టము క్రింద ప్రసూతి ప్రయోజనముగాని, ఏ ఇతర మొత్తమునకు గాని స్త్రీ హక్కు కలిగియున్నదో అట్టి ప్రసూతి ప్రయోజనము లేక మొత్తమును పొందకుండా మరణించినపుడు, లేక 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3)కు గల రెండవ వినాయింపు క్రింద, నియోజకుడు అట్టి ప్రసూతి ప్రయోజనమునకు బాధ్యుడై యున్నయెడల, 6వ పరిచ్ఛేదము క్రింద ఇవ్వబడిన నోటీసులో ఆ స్త్రీ నామనిర్దేశము చేసిన వ్యక్తికి మరియు అట్టి నామనిర్దేశితుడు ఎవరూ లేనపుడు ఆమె యొక్క న్యాయపరమైన ప్రతినిధికి అట్టి ప్రయోజనమును లేక మొత్తమును నియామకుడు చెల్లించవలెను;

8. ఈ చట్టము క్రింద ప్రసూతి ప్రయోజనమును పొందుటకు హక్కు కలిగిన ప్రతి స్త్రీ ప్రసవపూర్వపు మరియు ప్రసవానంతర భద్రత ఉచితముగా సమకూర్చబడనపుడు, తన నియామకుని నుండి, రెండు వందల ఏబది రూపాయల వైద్య చికిత్స బోనసును పొందుటకు కూడా హక్కు కలిగివుండును. వైద్య చికిత్స బోనసు చెల్లింపు.

9. గర్భస్రావము లేక వైద్య చికిత్స ద్వారా గర్భస్రావము జరిగిన సందర్భములో, ఒక స్త్రీ నిర్ణీతపరచబడినట్టి రుజువును దాఖలుపరచి తనకు గర్భస్రావము లేదా సందర్భానుసారముగా వైద్య చికిత్స ద్వారా గర్భస్రావము జరిగిన దినమునకు అవ్యవహితముగా వచ్చు ఆరు వారముల కాలావధికి ప్రసూతి ప్రయోజనపు రేటు చొప్పున వేతనముతో కూడిన సెలవు పొందుటకు హక్కు కలిగియుండును. గర్భస్రావము మొదలగునవి జరిగినపుడు సెలవు.

9-ఎ. ట్యూబెక్టమీ ఆపరేషన్ జరిగిన సందర్భములో, ఒక స్త్రీ, నిర్ణీతపరచ బడినట్టి రుజువును దాఖలుపరచి తనకు ట్యూబెక్టమీ ఆపరేషన్ జరిగిన దినమునకు అవ్యవహితముగా వచ్చు రెండు వారముల కాలావధికి ప్రసూతి ప్రయోజనపు రేటు చొప్పున వేతనముతో కూడిన సెలవు పొందుటకు హక్కు కలిగియుండును. ట్యూబెక్టమీ ఆపరేషన్ జరిగినపుడు వేతనముతో కూడిన సెలవు.

10. ఒక స్త్రీ, గర్భధారణ, ప్రసవము, నెలలు నిండకుండా బిడ్డ పుట్టుట మూలంగా లేక గర్భస్రావము, వైద్య చికిత్స ద్వారా గర్భస్రావము లేక ట్యూబెక్టమీ ఆపరేషన్ వలన ఏర్పడిన అస్వస్థతతో కూడి బాధపడుతున్నపుడు, నిర్ణీతపరచబడునట్టి రుజువును దాఖలుపరచి, 6వ పరిచ్ఛేదము క్రింద లేదా సందర్భమునుబట్టి 9వ పరిచ్ఛేదము క్రింద ఆమెకు అనుమతించు గైరుహాజరీ కాలావధికి అదనముగా ఒక మాసము గరిష్ఠ కాలావధికి ప్రసూతి ప్రయోజన రేటు చొప్పున వేతనముతో కూడిన సెలవుకు హక్కు కలిగివుండును. గర్భధారణ, ప్రసవము నెలలు నిండకుండా బిడ్డపుట్టుట లేక గర్భస్రావము వలన ఏర్పడిన అస్వస్థతకు సెలవు.

11. బిడ్డను ప్రసవించి అట్టి ప్రసవము తరువాత డ్యూటీకి వచ్చు ప్రతి స్త్రీని, విశ్రాంతి కొరకు ఆమెను అనుమతించు విరామమునకు అదనముగా, బిడ్డకు పదునైదు నెలల వయస్సు వచ్చునంతవరకు, ఆమె దినసరి పనిలో నిర్దిష్టపరచబడు నట్టి విధముగా రెండు పర్యాయములు బిడ్డకు పాలిచ్చు పోషణ నిమిత్తము అనుమతించవలెను. పాలిచ్చు పోషణ విరామములు.

12. (1) ఈ చట్టపు నిబంధనల ననుసరించి స్త్రీ తనంతతానుగా పని నుండి గైరుహాజరులో ఉన్నపుడు ఆమె యొక్క నియామకునికి ఆమె అట్లు హాజరులో లేనపుడు లేదా గైరుహాజరు కాని మూలంగా ఆమెను పనిలో నుంచి తొలగించుట లేక బర్తరఫు చేయుట లేదా అట్టి హాజరు కాకుండ ఉన్నపుడు నోటీసు గడువు ముగియునట్టి దినమున పనిలో నుంచి తొలగించుట లేదా బర్తరఫు నోటీసును ఇచ్చుట లేదా ఆమెకు అననుకూలమైనవిగా ఏవేని సర్వీసు షరతులను మార్చుట న్యాయ సమ్మతమై ఉండదు. గర్భవతియై హాజరు కాకుండ ఉన్నందు వలన బర్తరఫు.

(2) (ఎ) ఒక స్త్రీ గర్భవతియైన సమయములో ఎప్పుడైనను పనిలో నుంచి తొలగించబడి లేక బర్తరఫు చేయబడి, ఆ స్త్రీ అట్టి పనిలో నుంచి తొలగించుట లేక బర్తరఫు చేయబడకున్నట్లయితే 8వ పరిచ్ఛేదములో పేర్కొన్న ప్రసూతి ప్రయోజ నమునకు లేక వైద్య చికిత్సకు హక్కు కలిగివుండెడిదైనచో ఆమెకు ప్రసూతి ప్రయోజనము లేక వైద్య చికిత్స బోనసు లేకుండా చేయు ప్రభావమును కలిగివుండదు:

F. No. 3

అయితే, బర్తరఫు ఏదేని నిర్ణీతపరచినట్టి తీవ్ర దుర్వర్తనకు సంబంధించినది అయినపుడును, నియామకుడు వ్రాతమూలకముగా ఉత్తరువు ద్వారా ఆ స్త్రీకి తెలియజేసి ప్రసూతి ప్రయోజనము లేక వైద్య చికిత్స బోనసు లేదా రెండింటిని ఆమెకు లేకుండా చేయవచ్చును.

(బి) ఈ చట్టపు నిబంధనల ననుసరించి ఎవరేని స్త్రీ తాను పనికి హాజరులో లేనపుడు లేక హాజరుకాని మూలంగా ప్రసూతి ప్రయోజనము, వైద్య చికిత్స బోనసు లేదా రెండింటిని లేకుండా చేయబడి లేదా పనిలోంచి తొలగించబడి లేదా బర్తరఫు చేయబడి ఆమెకు అట్టి ప్రయోజనము లేకుండా చేసినట్టి లేక పనిలో నుంచి తొలగించ బడినట్టి లేక బర్తరఫు చేసినట్టి ఉత్తరువు అందజేయబడిన తేదీ నుండి అరువది దినములలోగా నిర్ణీత ప్రాధికారికి అపీలు చేసుకొనవచ్చును మరియు అట్టి అపీలుపై ఆ స్త్రీకి అట్టి ప్రసూతి ప్రయోజనము లేక వైద్య చికిత్స బోనసు లేక రెంటిని లేక పనిలో నుంచి తొలగించబడుటకు లేక బర్తరఫు లేకుండా చేయుటకు గాని చేయకుండుటకు గాని ఆ ప్రాధికారి యొక్క నిర్ణయము అంతిమమైనదైవుండును.

(సి) ఈ ఉపపరిచ్ఛేదములోనిదేదియు ఉపపరిచ్ఛేదము (1)లో ఉన్న నిబంధనలపై ప్రభావము కలిగివుండదు.

కొన్ని సందర్భములలో వేతనములను తగ్గించకుండుట.

13. ఈ చట్టపు నిబంధనల క్రింద ప్రసూతి ప్రయోజనమునకు హక్కు కలిగిన స్త్రీ యొక్క సాధారణ మరియు మామూలు దినసరి బత్తెముల నుండి ఈ క్రింది కారణమున మాత్రమే ఎట్టి తగ్గింపును చేయరాదు,—

(ఎ) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) లోని నిబంధనల మూలంగా ఆమెకు కేటాయించిన పని స్వభావము లేదా;

(బి) 11వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద బిడ్డ పోషణకు బిడ్డకు పాలిచ్చుటకు ఆమెకు అనుమతించబడిన విరామము.

ఇన్‌స్పెక్టర్ల నియామకము.

14. సముచిత ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, తాము సబబని తలచు అధికారులను ఈ చట్టపు ప్రయోజనముల కొరకు ఇన్‌స్పెక్టర్లుగా నియమించవచ్చును, వారు అధికారిత యొక్క ఏవే స్థానిక హద్దులలోపల ఈ చట్టము క్రింద తమ కృత్యములను నిర్వహించవలెనో స్థానిక హద్దులను నిర్వచించవచ్చును.

ఇన్‌స్పెక్టర్ల అధికారములు మరియు కర్తవ్యములు.

15. ఒక ఇన్‌స్పెక్టరు, నిర్ణీతపరచబడునట్టి నిర్బంధనలు లేదా షరతులకు లోబడి ఈ క్రింది అన్ని లేక ఏవేని అధికారములను వినియోగించవచ్చును, అవేవనగా:—

(ఎ) ఈ చట్టము ద్వారా గాని, ఈ చట్టము క్రింద గాని నిర్వహించుటకై లేదా ప్రదర్శించుటకై కోరబడిన ఏవేని రిజిస్టర్లు, రికార్డులు మరియు నోటీసులను పరీక్షించు నిమిత్తము ప్రభుత్వము యొక్క లేదా ఏదేని స్థానిక లేక ఇతర పబ్లికు ప్రాధికార సంస్థ యొక్క సేవలో ఉన్న వ్యక్తులలో నుండి తాము సబబని తలచు సహాయకులు, ఎవరేని ఉన్నచో, వారిలో స్త్రీలు నియుక్తులైయున్న లేక వారికి పని ఇవ్వబడిన ఏదేని ఆవరణ లేక స్థలములో, యుక్తమైన అన్ని వేళలందు ప్రవేశించవచ్చును మరియు తనిఖీకై వాటిని దాఖలు చేయుమని కోరవచ్చును;

(బి) ఏదేని ఆవరణలో గాని స్థలములో గాని కనబడిన ఎవరేని వ్యక్తి అతడు వ్యవస్థాపనలో నియుక్తమైన ఉద్యోగియని తాను విశ్వసించుటకు యుక్తమైన కారణమున్నట్టియు, ఏ వ్యక్తినైనను పరీక్షించవచ్చును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద ఏ వ్యక్తినిగాని, తనను నేరములో ఇరికించు వైఖరిగల ఏదేని ప్రశ్నకు జవాబునేయవలెనని లేదా అట్టిదేదైనను చెప్పవలెనని బలవంత పెట్టరాదు.

(సి) నియుక్తలైన స్త్రీల పేర్లు మరియు చిరునామాలు వారికి చేయబడిన చెల్లింపులు మరియు ఈ చట్టము క్రింద వారి నుండి అందిన దరఖాస్తులు లేదా నోటీసులు గురించియు సమాచారము నేయవలసినదని నియామకుని కోరవచ్చును, మరియు

(డి) ఏవేని రిజిస్టర్ల మరియు రికార్డుల లేదా నోటీసుల యొక్క లేదా అందలి ఏదేని భాగముల యొక్క నకళ్లను తీసుకొనవచ్చును.

16. ఈ చట్టము క్రింద నియమించబడిన ప్రతి ఇన్‌స్పెక్టరును భారత శిక్షా స్మృతిలోని 21వ పరిచ్ఛేదపు భావ పరిధిలో పబ్లికు సేవకుడుగా భావించవలెను. ఇన్‌స్పెక్టర్లు ప్రభుత్వ సేవకులుగా ఉండుట. 1860లో 45.

17. (1) ఎవరేని స్త్రీ— చెల్లింపుల చేయవలసినదిగా ఆదేశించుటకు ఇన్‌స్పెక్టరు అధికారము.

(ఎ) ఈ చట్టము క్రింద ప్రసూతి ప్రయోజనము లేదా ఏదేని ఇతర మొత్తమునకు ఆమె హక్కు కలిగివుండి, 7వ పరిచ్ఛేదము క్రింద రావలసివున్న ఆ చెల్లింపును క్లెయిము చేయునపుడు, ఎవరేని వ్యక్తి అనుచితముగా నిలిపివుంచబడినపుడు;

(బి) ఈ చట్టపు నిబంధనల ననుసరించి పని నుండి ఆమె గైరుహాజరులో నుండగా లేదా గైరుహాజరీ మూలంగా నియామకుడు ఆమెను పనిలో నుంచి తొలగించనపుడు ఏదా బర్తరఫు చేసినపుడు;

ఇన్‌స్పెక్టరు ఫిర్యాదు చేయవచ్చును;

(2) ఇన్‌స్పెక్టరు తనంతతానుగా గాని ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ఫిర్యాదు అందిన మీదట గాని పరిశీలన చేయవచ్చును లేదా పరిశీలనను చేయించవచ్చును మరియు అతడు,—

(ఎ) అట్టి చెల్లింపు అక్రమముగా నిలిపి ఉంచబడినదని, తృప్తిచెందినచో తన ఉత్తరువుల ననుసరించి చెల్లింపు చేయవలసినదిగా ఆదేశించవచ్చును;

(బి) ఈ చట్టపు నిబంధనల ననుసరించి, పని నుండి గైరుహాజరీలో నుండగా లేదా పని నుండి గైరుహాజరు మూలంగా ఆమె పనిలో నుంచి తొలగించబడినదని లేదా బర్తరఫు చేయబడినదని తృప్తిచెందినచో కేసు పరిస్థితులనుబట్టి, న్యాయమైన మరియు యుక్తమైనట్టి ఉత్తరువులను జారీచేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఇన్‌స్పెక్టరు నిర్ణయము వలన వ్యథితుడైన వ్యక్తి ఆ నిర్ణయము అతనికి అందజేయబడిన తేదీ నుండి ముప్పది దినములలోగా నిర్ణీత ప్రాధికారికి అపీలు చేసుకొనవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద నిర్ణీత ప్రాధికారికి అపీలు దాఖలు చేయబడినపుడు నిర్ణీత ప్రాధికారి యొక్క నిర్ణయము లేదా అట్టి అపీలు ఏదియు దాఖలు చేయబడనపుడు ఇన్‌స్పెక్టరు యొక్క నిర్ణయము అంతిమమైనదై యుండును.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద చెల్లించబడవలసిన ఏదేని మొత్తమునకు ఇన్‌స్పెక్టరు ఒక ధ్రువపత్రమును జారీచేయుటపై ఆ మొత్తమును కలెక్టరు దానిని భూమి శిస్తు బకాయిగా వసూలు చేయవలెను.

ప్రసూతి ప్రయోజనమును కోల్పోవుట.

18. 6వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద తాను గైరు హాజరగుటకు నియామకుని ద్వారా ఆమె అనుమతింపబడిన మీదట, అట్టి ప్రాధికృత గైరుహాజరీలో ఏదేని కాలావధిపాటు ఏదేని స్థాపనలో ఆ స్త్రీ పనిచేసినచో, అట్టి కాలావధికి ప్రసూతి ప్రయోజనము పొందు క్లెయిమును ఆమె కోల్పోవును.

చట్టము యొక్క మరియు దాని క్రింద చేయబడిన నియమముల యొక్క సంక్షిప్తిని ప్రదర్శించవలసి ఉండుట.

19. ఈ చట్టము యొక్క మరియు ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల యొక్క నిబంధనల సంక్షిప్తిని స్థానిక భాష లేదా భాషలలో, స్త్రీలు నియమించబడిన వ్యవస్థాపనలోని ప్రతి భాగములో స్పష్టంగా కనిపించే స్థలములో, నియామకుడు ప్రదర్శించవలెను.

రిజిస్టర్లు మొదలైనవి.

20. ప్రతి నియామకుడు నిర్ణీతపరచబడునట్టి రీతిలో రిజిస్టర్లను, రికార్డులను మరియు హాజరు పట్టీలను తయారుచేసి నిర్వహించవలెను.

నియామకుడు చట్టమును ఉల్లంఘించినందుకు శాస్తి.

21. (1) ఎవరేని నియామకుడు, ఈ చట్టము క్రింద స్త్రీ హక్కు కలిగియున్న ఏదేని ప్రసూతి ప్రయోజన మొత్తమును చెల్లించనిచో లేక ఈ చట్టపు నిబంధనల ననుసరించి పని నుండి గైరుహాజరులో నుండగా లేదా గైరుహాజరీ మూలంగా అట్టి స్త్రీని పనిలో నుంచి తొలగించినచో లేదా బర్తరఫు చేసినచో, మూడు మాసములకు తక్కువ కాని అయితే ఒక సంవత్సరము దాకా ఉండగల కారాగారవాసముతోను, మరియు రెండు వేల రూపాయలకు తక్కువకాని అయితే అయిదు వేల రూపాయల దాకా ఉండగల జరిమానాతో శిక్షింపబడదగి ఉండును.

అయితే, న్యాయస్థానము వ్రాతమూలకముగా రికార్డు చేయదగిన కారణములపై కారాగారవాసమునకు బదులు తక్కువ కాలావధి కారాగారవాసము లేక జరిమానా దండనను మాత్రమే విధించవచ్చును.

(2) ఎవరేని నియామకుడు ఈ చట్టము యొక్క లేక ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల యొక్క నిబంధనలను ఉల్లంఘించినచో, అట్టి ఉల్లంఘనకు ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద వేరే ఎటువంటి ఇతర శిక్ష నిబంధించబడినచో అతడు ఒక సంవత్సరము దాకా ఉండగల కారాగారవాసముతో గాని, ఐదువేల రూపాయల దాకా ఉండగల జరిమానాతో గాని, రెండింటితో గాని శిక్షింపబడదగి ఉండును:

అయితే, ఆ ఉల్లంఘన, ప్రసూతి ప్రయోజనము లేదా ఏదేని ఇతర మొత్తపు చెల్లింపును గూర్చిన ఏదేని నిబంధనకు సంబంధించినదైనయెడల మరియు అట్టి ప్రసూతి ప్రయోజనము లేదా ఆ మొత్తము ఇదివరకే రాబట్టబడనియెడల, న్యాయ స్థానము అదనముగా అట్టి ప్రసూతి ప్రయోజనము లేదా మొత్తమును జరిమానా వలె రాబట్టి దానిని పొందుటకు హక్కు కలిగిన వ్యక్తికి చెల్లించవలెను.

**ఇన్‌స్పెక్టరును అడ్డగించినందుకు శాస్తి.**

22. ఎవరేని వ్యక్తి ఈ చట్టము లేక ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ననుసరించి తన అధీనములో ఉన్న ఏదేని రిజిస్టరును గాని దస్తావేజును గాని ఇన్‌స్పెక్టరు కోరినపుడు దాఖలు చేయనిచో లేక ఇన్‌స్పెక్టరు సమక్షమున హాజరగుట లేదా ఆయనచే పరీక్షించబడుట నుండి దాచివుంచినచో లేదా నివారించినచో అతడు, ఒక సంవత్సరము దాకా ఉండగల కారాగారవాసముతో లేదా అయిదువేల రూపాయలదాకా ఉండగల జరిమానాతో లేదా రెండింటితోను శిక్షింపబడదగి ఉండును.

**అపరాధముల సంజ్ఞానము. 1926లో 16. 1860లో 21.**

23. (1) వ్యథితురాలైన ఎవరేని స్త్రీ, అట్టి స్త్రీ, సభ్యురాలైనట్టి కార్మిక సంఘముల చట్టము, 1926 క్రింద రిజిస్టరైన కార్మిక సంఘము యొక్క ఆఫీస్ బేరర్ లేక సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద రిజిస్టరు చేయబడిన ఒక స్వచ్ఛంద సంస్థ లేక ఇన్‌స్పెక్టరు ఈ చట్టము క్రింద అపరాధము జరుగుట గురించి సమర్థ అధికారితగల ఏదేని న్యాయస్థానములో ఫిర్యాదు ఫైలు చేయవచ్చును మరియు అపరాధము జరిగినదని చెప్పబడిన తేదీ నుండి ఒక సంవత్సరము గడిచిన పిమ్మట అట్టి ఫిర్యాదును ఫైలు చేయరాదు.

(2) మహానగర మేజిస్ట్రేటు లేదా మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయ స్థానముకన్న క్రింది న్యాయస్థానమేదియు ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమును విచారణ జరుపరాదు.

**సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్ష.**

24. ఈ చట్టము లేదా ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని నియమము లేక ఉత్తరువు ననుసరించి సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ఎవరేని వ్యక్తిపై ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్యవుండదు.

**ఆదేశములు ఇచ్చుటకు కేంద్ర ప్రభుత్వ అధికారము.**

25. కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో రాజ్య ప్రభుత్వమునకు అవసరమని తాము భావించునట్టి ఆదేశములను ఈయవచ్చును. మరియు అట్టి ఆదేశములను రాజ్య ప్రభుత్వము పాటించవలెను.

**స్థాపనలు మినహాయించుటకు అధికారము.**

26. ఈ చట్టములో నిబంధించబడిన వాటికంటె తక్కువ ఆమోదయోగ్యమైన ప్రయోజనములను మంజూరు చేయు స్థాపన లేదా ఒక కోవకు చెందిన స్థాపనల విషయములో అట్లు చేయుట అవసరమని సముచిత ప్రభుత్వము భావించినచో, రాజపత్రములో అధిసూచన ద్వారా అందులో నిర్దిష్టపరచునట్టి షరతులు మరియు నిర్బంధనలు ఏవైన ఉన్నచో వాటికి లోబడి, ఈ చట్టపు అన్ని లేక ఏవేని నిబంధనలు లేదా దాని క్రింద చేయబడిన ఏదేని నియమమును అమలుచేయుట నుండి స్థాపనను లేదా ఒక కోవకు చెందిన స్థాపనలను మినహాయించవచ్చును.

ఈ చట్టమునకు అసంగతముగా ఉన్న శాసనములు మరియు కరారుల ప్రభావము.

27. (1) ఈ చట్టము అమలులోకి వచ్చుటకు పూర్వము గాని తరువాత గాని చేయబడినదైనప్పటికినీ, ఏదేని ఇతర శాసనము లేదా ఏదేని న్యాయ నిర్ణయము, కరారు లేదా సేవా కాంట్రాక్టు నిబంధనలకు అసంగతముగా ఏమి ఉన్నప్పటికినీ ఈ చట్టపు నిబంధనలు ప్రభావము కలిగివుండును.

అయితే, అట్టి ఏదేని న్యాయ నిర్ణయము, కరారు సేవా కాంట్రాక్టు క్రింద లేదా ఇతర విధముగా ఒక స్త్రీ, ఏదేని విషయములో ఈ చట్టము క్రింద ఆమె హక్కు కలిగివుండెడి ప్రయోజనముల కంటె ఎక్కువ అనుకూలమైన ప్రయోజనములకు హక్కు కలిగివున్నయెడల, ఈ చట్టము క్రింద ఇతర విషయమునకు సంబంధించి ఆ స్త్రీ ఎక్కువ అనుకూలమైన ప్రయోజనములకు హక్కు కలిగివుండుటను కొనసాగించవలెను.

(2) ఒక స్త్రీ ఏదేని విషయములో ఈ చట్టము క్రింద హక్కు కలిగివుండెడి వాటి కంటె ఎక్కువ అనుకూలమైన హక్కులను మరియు విశేషాధికారములను ఆమెకు మంజూరు చేయు నిమిత్తము తన నియామకునితో కరారు కుదుర్చుకొనుటకు ఈ చట్టములో ఉన్నదేదియు ఆ స్త్రీని నిరోధించునదిగా అన్వయించరాదు.

నియమములు చేయుటకు అధికారములు.

28. (1) సముచిత ప్రభుత్వము, ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు రాజపత్రములో అధిసూచన ద్వారా ముందుగా ప్రచురించవలెనను షరతుకు లోబడి నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియూ పై అధికారము యొక్క సాధారణతకు భంగము వాటిల్లకుండాను, అట్టి నియమములు,--

(ఎ) రిజిస్టర్లు, రికార్డులు మరియు హాజరుపట్టీలు తయారుచేయుట మరియు నిర్వహించుట కొరకు;

(బి) ఈ చట్టపు ప్రయోజనముల కొరకు ఇన్స్పెక్టర్లు వినియోగించవలసిన (వ్యవస్థాపనల తనిఖీతో సహా) అధికారములు మరియు నిర్వర్తించవలసిన కర్తవ్యముల కొరకు;

(సి) ఈ చట్టములో ఇంతవరకు నిబంధనలు చేయబడని ప్రసూతి ప్రయోజనము మరియు ఇతర ప్రయోజనముల విషయములో ఈ చట్టము క్రింద వాటిని చెల్లింపుచేయు పద్ధతి కొరకు;

(డి) 6వ పరిచ్ఛేదము క్రింది నోటీసుల ప్రరూపము కొరకు;

(ఇ) ఈ చట్టపు నిబంధనల క్రింద ఆవశ్యకతమైన రుజువు స్వభావము కొరకు;

(ఎఫ్) 11వ పరిచ్ఛేదములో పేర్కొన్న పోషణ విరామము కొరకు;

(జి) 12వ పరిచ్ఛేదము నిమిత్తము ఘోర దుర్వర్తనకు దోహదమగు చర్యల కొరకు;

(హెచ్) 12వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద అపీలు ఏ ప్రాధికారికి ఉండును, అట్టి అపీలు ఏ ప్రరూపములోను మరియు ఏ రీతిలోను చేయబడవలెను. మరియు దాని పరిష్కారమునకు అనుసరించదగు ప్రక్రియ కొరకు;

(ఐ) 17వ పరిచ్ఛేదము క్రింద ఇన్‌స్పెక్టరు నిర్ణయముపై అపీలు ఏ ప్రాధికారికి ఉండును; అట్టి అపీలు ఏ ప్రరూపములోను మరియు ఏ రీతిలోను చేయబడవలెను, మరియు దాని పరిష్కారమునకు అనుసరించవదగు ప్రక్రియ కొరకు;

(జె) 17వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఇన్‌స్పెక్టరుకు ఫిర్యాదులు ఏ ప్రరూపములోను మరియు ఏ రీతిలోను చేయవలెను. మరియు ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద పరిశీలనలు చేయుచున్నప్పుడు లేదా పరిశీలనలు చేయించుచున్నప్పుడు వారు అనుసరించవలసిన ప్రక్రియ కొరకు;

(కె) నిర్ణీతపరచవలసిన లేదా నిర్ణీతపరచదగు ఏదేని ఇతర విషయము కొరకు—

నిబంధన చేయవచ్చును.

(3) కేంద్ర ప్రభుత్వము ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలయినంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో ఉన్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమునకు ఉంచవలెను. ఆ ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనములో గాని వరుసగా వచ్చు రెండు లేక అంతకెక్కువ అధివేశనములలో గాని చేరివుండవచ్చును. పైన చెప్పబడిన అధివేశనమునకు లేదా వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినవో, లేక ఆ నియమం చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినవో ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగివుండును. లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైనదగును. అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

29. ప్లాంటేషన్ శ్రామిక చట్టము, 1951 లోని 32వ పరిచ్ఛేదములో,— 1951 లోని 69వ చట్టమునకు సవరణ.

(ఎ) ఉపపరిచ్ఛేదము (1) లోని "అస్వస్థత విషయములో" అను పదములకు ముందు "(ఎ)", అక్షరము మరియు బ్రాకెట్లను, "అస్వస్థత భత్యము" అను పదముల తరువాత "మరియు" అను పదమును మరియు ఖండము (బి)ని వదలివేయవలెను.

(బి) ఉపపరిచ్ఛేదము (2) లోని "లేదా ప్రసూతి" అను పదములను వదలివేయవలెను.

30. ఈ చట్టమును,—

(i) గనులకు వర్తింపజేయుటలో, గనుల ప్రసూతి ప్రయోజన చట్టము, 1941 మరియు 1941 లోని 19

(ii) ఢిల్లీలోని సంఘ రాజ్యక్షేత్రములోని ఫ్యాక్టరీలకు వర్తింపజేయుటలో ఆ రాజ్యక్షేత్రములో అమలులో ఉన్న బొంబాయి ప్రసూతి ప్రయోజన చట్టము, 1929 రద్దు అగును. 1929 లోని 7వ బొంబాయి చట్టము.